# ఫెంగ్ షుయి



## గుమ్మానికి ఎదురుగా అద్దం వద్దు

అద్దంలో చూసుకోవడం అందరికీ ఓ సరదా. కొంతమంది ఆడవాళ్ళయితే అద్దంముందు కూర్చున్నారంటే అక్కడి నుంచి గంటల తరబడి లేవరు. సాధారణంగా అద్దాలు ఇళ్లలో బెడ్‌రూంలో ఉంటాయి. లేదంటే హాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. కొందరయితే తమ ఇంట్లోకి అడుగుపెట్టగానే ఎదురుగా అద్దం కనిపించేలా ఏర్పాటు చేసుకుంటారు. మరికొందరు ప్రధాన ద్వారం ఎదురుగా లోపల అద్దాన్ని ఏర్పాటు చేసుకుని ఉంటారు. ఇలా వీధి గుమ్మానికి ఎదురుగా అద్దాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది కాదు. శుభదాయక శక్తులూ, అశుభదాయక శక్తులు ఏదో ఒక సమయంలో ప్రతి ఇంటికీ వస్తుంటాయి. శుభదాయక శక్తి వీధిగుమ్మంలోంచి ఇంట్లోకి అడుగు పెట్టగానే ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబం కనిపిస్తుంది. అంటే ఇంట్లో తనకంటే ముందే శుభదాయక శక్తి ఉందనుకుని ఆ శక్తి వెనుదిరిగి వెళ్ళిపోతుంది. దీంతో ఆ ఇంట్లో వారు అనుకున్న పనులేవీ సక్రమంగా జరగవు. దీనికి తోడు ఇంటి పెద్ద పొద్దున్నే లేవగానే తయారై ఉద్యోగం చేయడానికో, లేదా ఏదైనా పని నిర్వహించడానికో బయటకు వెళతారు. వారు తిరిగొచ్చేప్పటికి సాయంత్రం అవుతుంది. అప్పటికి బాగా అలసిపోయి ఉంటారు. ఇంట్లోకి అడుగు పెట్టగానే ఎదురుగా అద్దంలో అలసిపోయిన తన ముఖం, నలిగిపోయిన తన దుస్తులు కనిపిస్తాయి. తన రూపాన్ని అలా రోజూ చూసుకునే వారు ఒకరోజు కాకపోయినా ఒకరోజయినా 'నేనొక్కడినే ఇలా ఎందుకు కష్టపడాలి' అని అనుకుంటారు. దీంతో కుటుంబంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందువలన ఎట్టి పరిస్థితుల్లోను వీధిగుమ్మం ఎదురుగా ఇంట్లో అద్దం ఉంచుకోరాదు.

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం

# 'సరసి'కత

వైశంపాయనుడిని ఎట్టకేలకు ఒప్పించింది భార్య సుబ్బాయమ్మ గారు. ఎన్నాళ్లమట్టో త్రివేండ్రంలో అనంతపద్మనాభ స్వామి దర్శనం చేసుకు రావాలని ఆవిడ ఆకాంక్ష.

ముందుగా తిరుపతి వెళ్లి, శనివారం దర్శనం చేసుకుని, ఆదివారం రాత్రి రేణిగుంటకు చేరుకున్నారిద్దరూ. స్టేషనులో వెయిట్ చేసి, కరెక్టు టైముకు రాత్రి 11.50కి వచ్చిన శబరీ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కేరిద్దరూ. 12.05కి బండి బయల్దేరింది.

పక్క స్టేషనులో ఒకాయనెవరో భార్యాసమేతుడై వచ్చి, మా బెర్తుల్లో పడుకున్నారేవిటి దిగండని తమిళంలో అన్నాడు వైశంపాయనుడితో. వైశం పాయనుడు స్టయిల్‌గా టికెట్ తీసి చూపించాడు. అవతలి వాడు డంగై పోతాడనుకుని. ఆ



## నువ్వెక్కాల్సిన రైలు

మనిషి డంగవకుండా టికెట్ చూసి ''స్వామీ తమరు పప్పులో కాలేస్తిరి. ఈ టికెటు నిన్నటిది. ట్రెయిన్ రేణిగుంటలో రాత్రి 12 దాటిన తర్వాత బయల్దేరుతుంది కనక మీరు తర్వాతరోజు (సోమవారం) డేటుతో టికెట్ తీసుకోవాల'' అన్నాడు వచ్చీరాని తెలుగులో. వైశంపాయనుడు డంగైపోయాడు.

ఇంతలో టిటిఇ వచ్చి, ''మీరెక్కాల్సిన బండి ఓ రోజు లేటుగా ఎక్కారు స్వామీ, పక్క స్టేషనులో దిగిపోవాలి'' అంటూ రాగం తీస్తూ, టికెట్ ఛార్జీ, ఫైను వేసి రశీదు చేతిలో పెట్టాడు.

రైలు దిగేకా కూడా సుబ్బాయమ్మ గారు మౌనంగానే వుంది. ''ఏదైనా అనవే! లేకపోతే నేను భరించలేనూ'' అన్నాడు వైశంపాయనుడు దీనంగా మొహంపెట్టి. ''పోన్లెండి, పోతే పోయింది, ఓ కొత్తవిషయం తెలుసుకున్నాం!'' అందామె కూల్‌గా.

★